# మనస్పూర్వక జ్ఞాని లేదా స్నేహి అవ్వండి మరియు
# లీకేజీని బంద్ చేయండి .... 6-1-88

సదా యోగియై, సాధనా స్థితి ద్వారా సాధానాలను కార్యంలోకి తీసుకువచ్చే పరమాత్మ స్నేహి పిల్లలతో స్నేహ సాగరుడైన బాప్‌దాదా అన్నారు :-

ఈరోజు స్నేహ సాగరుడైన బాప్‌దాదా తన స్నేహి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. ఈ ఆత్మిక స్నేహం, పరమాత్మ స్నేహం నిస్వార్థమైన, సత్యమైన స్నేహం. సత్యమైన మనస్సు యొక్క స్నేహం మిమ్మలందరినీ కల్పమంతా స్నేహిగా చేస్తుంది. ఎందుకంటే పరమాత్మ స్నేహం ఆత్మిక స్నేహం మరియు అవినాశి స్నేహం - ఈ స్నేహమే బ్రాహ్మణ జీవితానికి పునాది. ఆత్మిక స్నేహం యొక్క అనుభూతి లేకపోతే బ్రాహ్మణ జీవితం యొక్క సత్యమైన ఆనందం ఉండదు. పరమాత్మ స్నేహం ఎటువంటి పతిత ఆత్మను అయినా పరివర్తన చేసే అయస్కాంతం అంటే పరివర్తన అవ్వడానికి సహజ సాధనం. అధికారిగా చేసేటందుకు, ఆత్మిక నషాను అనుభవం చేసేటందుకు సాధనం - స్నేహం. స్నేహం ఉంటే బ్రాహ్మణ జీవితం రమణీయంగా ఉంటుంది. స్నేహం లేకపోతే బ్రాహ్మణ జీవితం ఎండిపోయినట్లుగా, నీరసంగా, శ్రమగా ఉంటుంది. పరమాత్మ స్నేహం మనస్పూర్వక స్నేహం. లౌకిక స్నేహం మనస్సుని ముక్కముక్కలుగా చేస్తుంది ఎందుకంటే పంచబడుతుంది కనుక, అనేకులతో స్నేహం జోడించవలసి ఉంటుంది. కానీ అలౌకిక స్నేహం మనస్సు యొక్క అనేక ముక్కలను కలిపేది. ఒక్క బాబాతో స్నేహం చేస్తే సర్వుల సహయోగిగా స్వతహాగానే అయిపోతారు; ఎందుకంటే బాబా బీజం. బీజానికి నీరు వేయటం ద్వారా ప్రతి ఆకుకి స్వతహాగానే లభిస్తుంది, ఆకు ఆకుకి నీరు వేయవలసిన అవసరం లేదు అదేవిధంగా ఆత్మిక తండ్రితో స్నేహం జోడించటం అంటే సర్వుల స్నేహిగా అవ్వటం. అందువలన మనస్సు ముక్కముక్కలుగా అవ్వదు. స్నేహం ప్రతి కార్యాన్ని సహజం చేస్తుంది అంటే శ్రమ నుండి విడిపిస్తుంది. ఎక్కడ స్నేహం ఉంటుందో అక్కడ స్మృతి స్వతహాగా మరియు సహజంగానే వస్తుంది. స్నేహిని మర్చిపోవటం కష్టమనిపిస్తుంది, గుర్తు చేసుకోవటం కష్టం అనిపించదు. జ్ఞానం అనగా తెలివి ఎంతగా బుద్ధిలో ఉన్నా కానీ యధార్థ జ్ఞానం అంటే స్నేహ సంపన్న జ్ఞానం. జ్ఞానం ఉండి స్నేహం లేకపోతే అది సారంలేని జ్ఞానం. స్నేహం సర్వ సంబంధాలను మనస్సుతో అనుభవం చేయిస్తుంది. కేవలం జ్ఞాని అయిన వారు బుద్ధితో జ్ఞాపకం చేస్తారు, స్నేహి అయిన వారు మనస్సుతో జ్ఞాపకం చేస్తారు. బుద్ధి ద్వారా జ్ఞాపకం చేసేవారికి స్మృతిలో, సేవలో, ధారణలో శ్రమ చేయవలసి ఉంటుంది. వీరు శ్రమ అనే ఫలాన్ని తింటారు, వారు ప్రేమ ఫలాన్ని తింటారు. ఎక్కడ స్నేహం ఉండదో, కేవలం బుద్ధి యొక్క జ్ఞానం మాత్రమే ఉంటుందో అక్కడ జ్ఞానం యొక్క విషయాలలో కూడా ఎందుకు, ఏమిటి, ఏవిధంగా... ఇలా బుద్ధి యుద్ధం చేస్తూ ఉంటుంది ఇలా తమతో తాము యుద్ధం చేస్తూనే ఉంటారు. వ్యర్థ సంకల్పాలు ఎక్కువ నడుస్తాయి. ఎక్కడైతే ఎందుకు, ఏమిటి అనేవి ఉంటాయో అక్కడ ఎందుకు అనే విషయం యొక్క క్యూ ఉంటుంది. ఎక్కడ స్నేహం ఉంటుందో అక్కడ యుద్ధం ఉండదు; లవలీనమై ఉంటారు. ఎవరితో మనస్పూర్వక స్నేహం ఉంటుందో వారి యొక్క ఏ విషయంలోను ఎందుకు, ఏమిటి... అనే ప్రశ్నలు రావు. ఎలాఅయితే దీపపు పురుగు దీపం యొక్క స్నేహంలో బలిహారం అయిపోతుంది, ఎందుకు,

Created by Universal Document Converter

ఏమిటి అనదు. అలాగే పరమాత్మ స్నేహి ఆత్మలు స్నేహంలో లీనమై ఉంటారు. కొంతమంది పిల్లలు బాబాతో ఆత్మిక సంభాషణ చేస్తూ ఫిర్యాదు చేస్తున్నారు – బుద్ధిలో జ్ఞానం అయితే ఉంది, బ్రాహ్మణులుగా కూడా అయిపోయాం, బాబా యొక్క పూర్తి పరిచయాన్ని కూడా తెలుసుకున్నాం, సంబంధాల గురించి కూడా తెలుసు, రచయిత మరియు రచన యొక్క జ్ఞానం అంతా ఉంది అయినా కానీ స్మృతి సహజంగా ఎందుకు అనిపించటం లేదు? స్మృతి అనేది కష్టంగా ఎందుకు వస్తుంది? స్మృతి నిరంతరం ఎందుకు ఉండటం లేదు? మాటిమాటికి స్మృతిని ఎందుకు మర్చిపోతున్నాం? దీనికి కారణం – జ్ఞానం కేవలం బుద్ధి వరకే ఉంది, జ్ఞానంతో పాటు మనస్సు యొక్క స్నేహం తక్కువగా ఉంది. బుద్ధి పూర్వక స్నేహిలు. నేను బాబా సంతానాన్ని, బాబా తండ్రి, దాత, విధాత... ఇలా బుద్ధి పూర్వక జ్ఞానం ఉంది. కానీ జ్ఞానం మనస్సులో లీనం అయినప్పుడు జ్ఞానం మరియు స్నేహం కలిసిపోతాయి. స్నేహానికి గుర్తుగా దేనిని చూపిస్తారు? హృదయాన్ని చూపిస్తారు. జ్ఞానం అనేది బీజం కానీ స్నేహం అనేది నీరు. బీజానికి నీరు అందకపోతే ఫలాన్నివ్వదు. అదేవిధంగా జ్ఞానం ఉంది కానీ మనస్సు యొక్క స్నేహం లేకపోతే ప్రాప్తి అనే ఫలం లభించదు. అందువలనే శ్రమ అనిపిస్తుంది. స్నేహం అంటే సర్వ ప్రాప్తుల యొక్క, సర్వ అనుభవాల యొక్క సాగరంలో మునిగిఉండటం. లౌకిక ప్రపంచంలో కూడా చూడండి – స్నేహంతో ఇచ్చిన చిన్న బహుమతి కూడా ఎంత ప్రాప్తిని అనుభవం చేయిస్తుంది! స్వార్ధ సంబంధంతో ఇచ్చి పుచ్చుకుంటే కోటి రూపాయలు ఇచ్చినా కానీ కోటి లభించినా కానీ సంతుష్టత ఉండదు. ఇది అవ్వాలి, అలా చేయాలి అని ఏదో లోటు అనిపిస్తుంది. ఈరోజుల్లో చాలా ఖర్చు పెట్టి ఎంత షో చేస్తున్నారు అయినా కానీ స్నేహం సమీపంగా వస్తుందా లేక దూరం అయిపోతుందా? కోటి రూపాయలు ఇచ్చి పుచ్చుకోవటం కూడా ఇంత సుఖాన్ని అనుభవం చేయించలేదు. కానీ మనస్సు యొక్క స్నేహంతో కూడిన చిన్న వస్తువు కూడా ఎంత సుఖాన్ని అనుభవం చేయిస్తుంది? ఎందుకంటే మనస్పూర్వక స్నేహంలో లెక్కలఖాతా ఉండదు. దానిలో అయితే లెక్కలఖాతా ఎక్కువ ఉంటుంది. మనస్పూర్వక స్నేహం వెనుకటి లెక్కలఖాతాను పూర్తి చేస్తుంది. స్నేహం అనేది ఇటువంటి విశేష అనుభూతి. కనుక మిమ్మల్ని మీరు అడగండి – జ్ఞానంతో పాటు మనస్సు యొక్క స్నేహం కూడా ఉందా? మనస్సులో లీకేజ్ లేదు కదా? లీకేజ్ ఉంటే ఏమవుతుంది? ఒక్క బాబాతో తప్ప దేనితోనైనా సంకల్పమాత్రంగానైనా స్నేహం ఉంటే అంటే వ్యక్తితో లేదా వైభవంతో అయినా, వ్యక్తి అంటే శరీరంతోనైనా, వారి విశేషత వలన అయినా, హద్దులోని ప్రాప్తి ఆధారంగా అయినా స్నేహం ఉండకూడదు. అసలు ఆ విశేషత ఇచ్చినది ఎవరు? ప్రాప్తినిచ్చినది ఎవరు? ఏ రకంగానైనా స్నేహం అంటే తగుల్పాటు సంకల్పమాత్రంగా లేదా వాణి మాత్రంగా లేదా కర్మమాత్రంగా ఉన్నా దానినే లీకేజ్ అని అంటారు. కొంతమంది పిల్లలు చాలా అమాయకత్వంతో అంటున్నారు – తగుల్పాటు లేదు కానీ మంచిగా అనిపిస్తుంది, కోరుకోవటం లేదు కానీ గుర్తు వస్తున్నారు. తగుల్పాటుకి గుర్తు ఏమిటంటే సంకల్పం, మాట మరియు కర్మలో లొంగుపాటు. ఈ లీకేజ్ కారణంగానే శక్తి పెరగటం లేదు. శక్తిశాలిగా లేని కారణంగా బాబాని స్మృతి చేయడానికి శ్రమ పడుతున్నారు. శ్రమిస్తున్న కారణంగా సంతుష్టత ఉండటం లేదు. ఎక్కడైతే సంతుష్టత లేదో అక్కడ ఇప్పుడిప్పుడే స్మృతి యొక్క అనుభూతిలో నిమగ్నమై ఉంటారు, ఇప్పుడిప్పుడే మరలా బలహీనం అయిపోతారు. ఎందుకంటే లీకేజ్ కారణంగా శక్తి కొద్దికాలానికి నిండుతుంది, సదా ఉండటం లేదు. అందువలన సదా నిరంతర యోగి

Created by Universal Document Converter

కాలేకపోతున్నారు. కనుక పరిశీలించుకోండి - ఏ వ్యక్తి లేదా వైభవంపై తగుల్పాటు లేదు కదా? అంటే లీకేజ్ లేదు కదా? ఈ లీకేజ్ లవలీన స్థితిని అనుభవం చేయించదు. వైభవాలను ఉపయోగించుకోండి కానీ యోగియై ఉపయోగించుకోండి. వేటినైతే మీరు విశ్రాంతి సాధనాలుగా భావిస్తున్నారో అవి మీ మనస్సుని అవిశ్రాంతిగా చేయకూడదు. ఎందుకంటే కొంతమంది పిల్లలు వైభవాలకు వశం అయిపోయి మనస్సు యొక్క తగుల్పాటుని తెలుసుకోలేకపోతున్నారు. మనం హఠయోగులం కాదు కదా, రాజయోగులం అని రాయల్‌గా చెప్తున్నారు. సహజ యోగిగా అవ్వటం మంచిదే కానీ యోగులేనా? మరయితే అవి బాబా స్మృతిని అలజడిలోకి తీసుకువస్తుంటే అంటే తమ వైపుకి ఆకర్షించుకుని, లొంగదీసుకుంటుంటే యోగియై ఉపయోగించుకున్నట్లు కాదు కదా! ఎందుకంటే బాబా వారిగా అయిన కారణంగా సమయానుసారంగా ప్రకృతి దాసి అయిపోతుంది అంటే వైభవాల యొక్క, సాధనాల యొక్క ప్రాప్తి పెరిగిపోతూ ఉంది. 18-19 సం॥ల నుండి ఎన్ని ప్రాప్తించాయి! విశ్రాంతి సాధనాలు ఉన్నీ పెరిగిపోతున్నాయి. కానీ బాబా వారిగా అయిన దానికి ఫలంగా లభించిన ప్రాప్తులు ఇవి; కనుక ఫలాన్ని తింటూ బీజాన్ని మర్చిపోకూడదు. మరి కొంచెం సమయం ఈ సాధనాలు పెరుగుతాయి కానీ విశ్రాంతిగా ఉంటూ రాముడిని మర్చిపోకండి. సత్యమైన సీతగా ఉండాలి. మర్యాద అనే రేఖ నుండి సంకల్పమాత్రంగా వ్రేలు అయినా బయటకి రాకూడదు. ఎందుకంటే సాధన లేకుండా ఈ సాధనాలను ఉపయోగించుకుంటే ఇవి బంగారు జింక వలె అయిపోతాయి. అందువలన వ్యక్తి మరియు వైభవం యొక్క తగుల్పాటు మరియు లొంగుబాటు నుండి సదా మిమ్మల్ని మీరు రక్షణగా ఉంచుకోవాలి. లేకపోతే బాబాకి స్నేహిగా అవ్వడానికి బదులు, సహజయోగిగా అవ్వడానికి బదులు ఒకొక్కసారి సహయోగి, ఒకొక్కసారి సహజయోగి ఒకొక్కసారి వియోగి ఇలా రెండింటినీ అనుభవం చేసుకుంటారు. ఇప్పుడే స్మృతి, ఇప్పుడే ఫిర్యాదు ఇలాంటి అనుభూతిలో ఉంటారు మరియు ఫిర్యాదులు కూడా ఎప్పుడూ పూర్తి అవ్వవు. వ్యక్తి మరియు వైభవాలపై తగుల్పాటుకి గుర్తు ఒకటి చెప్పాను అది ఏమిటంటే ఒకొక్కసారి సహజయోగి, ఒకొక్కసారి యోగి, ఒకొక్కసారి ఫిర్యాదు. మరొక గుర్తు ఏమిటంటే ఇటువంటి ఆత్మకి అన్నీ ప్రాప్తిస్తాయి, సాధనాలు, సహయోగం, స్నేహం అన్నీ లభిస్తాయి కానీ లీకేజ్ గల ఆత్మ అవన్నీ ప్రాప్తిస్తున్నా కానీ ఎప్పుడూ కూడా సంతుష్టంగా ఉండదు. వారి నోటి నుండి సదా ఏదొక రకమైన అసంతుష్టత యొక్క మాటలు అనుకోకుండానే వచ్చేస్తూ ఉంటాయి. వీరికి చాలా లభించింది, వీరిలా మరెవ్వరికీ లభించలేదు అని వారిని చూసి ఇతరులు అనుకుంటారు కానీ ఆ ఆత్మ మాత్రం సదా స్వయం యొక్క అప్రాప్తి, దుఃఖాన్ని వర్ణిస్తూ ఉంటుంది. వీరిలాంటి సుఖిలు ఎవరూ లేరు అని ఇతరులు అంటారు కానీ వారు మాత్రం నాలాంటి దుఃఖీలు ఎవరూ లేరు అని అంటారు. ఎందుకంటే వారు గ్యాస్ బుడగ లాంటివారు. గ్యాస్ నిండుగా ఉన్నప్పుడు పైకి ఎగురుతూ ఉంటారు గ్యాస్ అయిపోతే పడిపోతారు. అలా ఎగరటం చూస్తే చాలా అందంగా ఉంటుంది కానీ అల్పకాలికంగానే. వారు ఎప్పుడూ కూడా తమ భాగ్యంతో సంతుష్టంగా ఉండరు. సదా ఏదొక దానిని తమ భాగ్యం యొక్క అప్రాప్తికి నిమిత్తంగా చేస్తూ ఉంటారు. వీరు ఇలా చేస్తున్నారు, వారు అలా చేస్తున్నారు అందువలనే నాకు భాగ్యం లేదు అని అంటారు. భాగ్యాన్ని తయారు చేసేవారు స్వయం భాగ్యవిధాత. ఎక్కడైతే భాగ్యవిధాత భాగ్యాన్ని తయారు చేస్తున్నారో ఆ పరమాత్మ శక్తి ముందు ఆత్మ యొక్క శక్తి భాగ్యాన్ని కదపలేదు. ఇవన్నీ సాకులు. యోగి కళ

Created by Universal Document Converter

యొక్క ఆట రాదు కానీ సాకులు మాత్రం చాలా చెప్తారు. దీనిలో అందరూ తెలివైనవారు. అందువలన పరిశీలించుకోండి - స్నేహంతో తగుల్పాటు ఉన్నా లేక లెక్కలఖాతా పూర్తి చేసుకునే కారణంగా తగుల్పాటు ఉన్నా పరిశీలించుకోండి.

ఎవరిపైనైనా ఈర్ష్య లేదా అసూయ ఉంటే అక్కడ కూడా తగుల్పాటు ఉంటుంది. మాటిమాటికీ వారే గుర్తు వస్తూ ఉంటారు. బాబాని జ్ఞాపకం చేయడానికి యోగంలో కూర్చుంటారు కానీ అసూయ, ఈర్ష్య ఉన్న ఆత్మ గుర్తు వస్తూ ఉంటుంది. నేను స్వదర్శన చక్రధారిని అని అనుకుంటారు కానీ తిరిగేది పరదర్శనచక్రం. కనుక రెండు రకాల తగుల్పాటు కూడా క్రిందకి తీసుకువచ్చేస్తుంది. అందువలన రెండింటినీ పరిశీలించుకోండి. మామూలుగా అయితే నేను చాలా మంచివాడిని, కేవలం ఈ ఒక్క విషయమే ఇలా ఉంది, దీనిని నీవే తొలగించు అని బాబా ముందు కోరుతూ ఉంటారు. లెక్కలఖాతా తయారుచేసుకుంది మీరు, దానిని పూర్తి చేయాల్సింది నేనా అని బాప్‌దాదా నవ్వుకుంటూ ఉంటారు. పూర్తి చేయించు అనటం సరైనదే కానీ పూర్తి చేయి అనే విషయం సరైనది కాదు. తయారు చేసుకునే సమయంలో బాబాని మర్చిపోయారు కానీ సమాప్తం చేసుకునే సమయంలో బాబా, బాబా అని అంటున్నారు. చేసి చేయించేవారు చేయించేటందుకు బంధింపబడి ఉన్నారు కానీ చేయాల్సింది మాత్రం మీరే. అయితే విన్నారా, పిల్లల యొక్క ఏమేమి సమాచారాలు బాప్‌దాదా చూస్తూ ఉంటారో! సారం ఏమయ్యింది? నిస్సారమైన జ్ఞానిగా అవ్వకండి, బుద్ధి పూర్వక జ్ఞానిగా అవ్వకండి. మనస్పూర్వక జ్ఞానిగా మరియు స్నేహిగా అవ్వండి మరియు లీకేజ్‌ని పరిశీలించుకోండి. అర్ధమైందా? జనవరి 18 రాబోతుంది కదా! అందువలన ముందుగానే స్మృతి ఇప్పిస్తున్నాను అప్పుడు జనవరి 18 రోజుని సమర్ధరోజుగా జరుపుకోగలరు. అర్ధమైందా? కేవలం బ్రహ్మాబాబా యొక్క జీవిత చరిత్ర చెప్పి జరుపుకోవటం కాదు సమాన జీవితాన్ని తయారుచేసుకునే విధంగా జరుపుకోవాలి. మంచిది.

సదా వ్యక్తి మరియు వైభవాల తగుల్పాటు నుండి అతీతంగా ఉండేవారికి, బాబా స్నేహంలో లీనమైపోయిన వారికి, సదా యథార్ధ జ్ఞానం మరియు మనస్పూర్వక స్నేహం రెండింటి యొక్క కంబైండ్ స్థితిని అనుభవం చేసుకునేవారికి, సదా యోగియై సాధనా స్థితిలో స్థితులై సాధానాలను ఉపయోగించుకునేవారికి, సదా స్నేహి, మనస్సులో లీనం అయిపోయిన పిల్లలకు మనోభిరాముడైన బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మననం చేసే విధి మరియు మననశక్తిని పెంచుకునే యుక్తులు....10-1-88

ప్రతి ఒక బిడ్డ యొక్క బుద్ధి రూపి జోలెను జ్ఞానరత్నాలతో నింపే సాగరుడైన బాప్‌దాదా తన జ్ఞానీ ఆత్మలైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు సాగరుడు అయిన బాప్‌దాదా తన అమూల్య రత్నాలను కలుసుకునేటందుకు వచ్చారు, ప్రతి ఒక శ్రేష్టాత్మ ఎన్ని జ్ఞానరత్నాలను జమ చేసుకున్నది అంటే జీవితంలో ధారణ చేసింది? అనేది చూస్తున్నారు. ఒక్కొక్క జ్ఞానరత్నం కోటానుకోట్ల కంటే ఎక్కువ విలువైనది. కనుక

Created by Universal Document Converter